ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని యశోభూమిలో 'భారత్ మొబైల్ కాంగ్రెస్' 10వ సంచికను ప్రారంభిస్తారు.

2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 57వ GST కౌన్సిల్ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది.

3. భారత వైమానిక దళం ఈరోజు 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

4. చైనా స్మాష్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ లో భారత జంట, రుమేనియాపై విజయం సాధించి, WTT గ్రాండ్ స్మాష్ సెమీఫైనల్స్ కు చేరుకుంది.

**REV. PM - INDIA MOBILE CONGRESS:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని యశోభూమిలో 'భారత్ మొబైల్ కాంగ్రెస్' 10వ సంచికను ప్రారంభిస్తారు. ఇది టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ అనుసంధానత, సాంకేతిక ఆవిష్కరణలలో భారత్ సాధించిన విశేష ప్రగతిని ప్రదర్శించడంతో పాటు సహకారం, పెట్టుబడులు, జ్ఞాన మార్పిడికి గ్లోబల్ వేదికను అందిస్తుంది. "హద్దులు లేని విస్తరణ" అనేది IMC 2026 ఇతివృత్తం. ఇది డిజిటల్ ఆవిష్కరణలు, తదుపరి తరం అనుసంధానత, సాంకేతికత ఆధారిత వృద్ధిలో భారత్ అభివృద్ధి చెందుతున్న సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. నిన్న ప్రారంభమైన ఈ 4 రోజుల కార్యక్రమాన్ని టెలికమ్యూనికేషన్ల శాఖ, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం ఆవిష్కరణలు,

తదుపరి తరం డిజిటల్ మౌలిక సదుపాయాలు, సాంకేతికత ఆధారిత ఆర్థిక వృద్ధి, సమాజంలో అందరికీ డిజిటల్ ప్రాప్యత, సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. IMC 2026 గ్లోబల్ టెక్నాలజీ నాయకులు, విధానకర్తలు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను ఒకే వేదికపైకి తెచ్చింది. 2026 ఎడిషన్‌లో 5G, 6G, తదుపరి తరం AI నెట్‌వర్క్‌లు, సెమీకండక్టర్లు, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ తయారీతో సహా 9 ప్రధాన రంగాలు ఉంటాయి. అలాగే స్మార్ట్ మొబిలిటీ, స్టేడియం అనుభవాలు, పారిశ్రామిక రోబోటిక్స్, రవాణా సాంకేతికత అనే నాలుగు కొత్త రంగాలకు కూడా తమ దృష్టిని విస్తరించనుంది. ఈ కార్యక్రమానికి 100కు పైగా దేశాల నుండి లక్షా 50 వేల మందికి పైగా ప్రతినిధులు, 500 మంది భాగస్వాములు, 600 స్టార్టప్‌లు, 900 మంది ఆలోచనాపరులు హాజరవుతారు.

NSD

**GST COUNCIL MEETING**

57వ GST కౌన్సిల్ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో GST వివాదాలను పరిష్కరించడానికి, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రక్రియను సులభతరం చేయడానికి, పన్ను నిబంధనల భారాన్ని తగ్గించడానికి ప్రతిపాదించిన ఐదు సూత్రాల సంస్కరణల ప్రణాళికపై చర్చిస్తారు. ఈ సంస్కరణలు చిన్న వ్యాపారాలకు పరిపాలనాపరమైన అడ్డంకులను తొలగించి, ప్రక్రియలను సులభతరం చేయడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ ఐదు సూత్రాల ప్రతిపాదనలో ప్రక్రియల సంస్కరణలు, నిర్మాణ సంస్కరణలు, వ్యాపారం చేయడం సులభతరం చేయడం, సేవల ఎగుమతులు, ఈ-కామర్స్ అంశాలు ఉన్నాయి. కొనుగోలుదారులు, విక్రేతల మధ్య ఆటోమేటిక్ ఇన్‌వాయిస్ మ్యాచింగ్, ITC క్లెయిమ్ ప్రక్రియల్లో కాగితపు పనిని తగ్గించడం, చిన్న పన్ను చెల్లింపుదారులు రిటర్న్లు దాఖలు చేసే సంఖ్యను తగ్గించడం, చిన్న వ్యాపారాలకు బహుళ-రాష్ట్ర రిజిస్ట్రేషన్ల అవసరాన్ని తొలగించడం వంటి కీలక మార్పులు ఇందులో

ప్రతిపాదించబడ్డాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన 56వ సమావేశంలో సామాన్యులు, రైతులు, ఆరోగ్య రంగం, కార్మిక ఆధారిత పరిశ్రమలకు ఉపశమనం కలిగించేలా పన్ను రేట్ల హేతుబద్ధీకరణకు కౌన్సిల్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

NSD

**INDIA - USTR G20**

గ్లోబల్ మార్కెట్లను దెబ్బతీసే నాన్-మార్కెట్ విధానాలను నియంత్రించడానికి, అదనపు ఉత్పత్తి సామర్థ్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తూ అమెరికా, 13 ఇతర దేశాలతో కలిసి భారత్ సంయుక్త మంత్రివర్గ ప్రకటనపై సంతకం చేసింది. 2026 సెప్టెంబర్ 30 - అక్టోబర్ 1, తేదీల్లో విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో జరిగిన G20 వాణిజ్య మంత్రుల చర్చల అనంతరం USTR ఈ ప్రకటనను విడుదల చేసింది. సంతకం చేసిన 15 దేశాల ప్రతినిధులు మాట్లాడుతూ... మార్కెట్లను దెబ్బతీసే విధానాలను అంతం చేయడం ద్వారా మాత్రమే స్వదేశీ పరిశ్రమలు, కార్మికులు, ఆర్థిక వ్యవస్థలను రక్షించుకోగలమని తెలిపారు. దీనికి సమాచార మార్పిడి, సమన్వయ చర్యలు చాలా అవసరమని ఉద్ఘాటించారు. సంతకం చేసిన దేశాలలో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, కెనడా, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇటలీ, జపాన్, దక్షిణ కొరియా, మెక్సికో, పోలాండ్, తుర్కియే, బ్రిటన్, అమెరికా ఉన్నాయి.

NSD

**AIR FORCE DAY**

భారత వైమానిక దళం ఈరోజు 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ ఏడాది వేడుకల ఇతివృత్తం "భారత వైమానిక దళం - అమోఘం, అజేయం, ఖచ్చితం". వైమానిక దళ దినోత్సవ సందర్భంగా ఆకాశవాణి ద్వారా సందేశమిచ్చిన ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, వైమానిక దళం ఎల్లప్పుడూ అప్రమత్తతతో దేశాన్ని రక్షించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. గత ఏడాది చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమగ్ర వైమానిక దాడుల శక్తిని, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడే సామర్థ్యాన్ని నిరూపించిందని అన్నారు. 'ఎక్సర్ సైజ్

వాయుశక్తి', ద్రోణాథాన్, ప్రస్తుతం జరుగుతున్న 'తరంగ్ శక్తి' వంటి బహుళపక్ష విన్యాసాల ద్వారా ఐఏఎఫ్ తన పోరాట పటిమను నిరంతరం పరీక్షించుకుంటోందని చెప్పారు. యుద్ధ సంసిద్ధతతో పాటు, విపత్తులు, సంక్షోభ సమయాల్లో సమాజానికి సేవలందించడంలో వైమానిక దళం ఎల్లప్పుడూ ముందుంటుందని వైమానిక దళాధిపతి గుర్తు చేశారు.

NSD

**SUMMIT- WOMEN AND CHILD DEVELOPMENT**

కేంద్రం-రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్యతత్వాన్ని పెంపొందించడానికి ప్రధాని మోదీ ఆలోచన మేరకు రూపొందించిన రెండవ విభాగపు సదస్సు రేపు న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ రెండు రోజుల సదస్సు నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తుంది. అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ ద్వారా పోషకాహారం, ప్రాథమిక విద్యను అందించడం, చిన్న పిల్లల సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం, చట్టపరమైన, సంస్థాగత చట్రాల ద్వారా మహిళల భద్రతను నిర్ధారించడం, సంక్షేమ పథకాల ద్వారా మహిళా సాధికారతను పెంచడం ఉన్నాయి. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలు తమ అనుభవాలు, ఉత్తమ విధానాలను పంచుకుని నివేదికలు సమర్పిస్తాయి. ముగింపు సమావేశంలో ఈ కార్యాచరణ ప్రణాళికను ప్రధాని మోదీకి సమర్పిస్తాయి.

NSD

**GOVT- ONION PRICE**

దేశంలో ఖరీఫ్ ఉల్లి సాగు విస్తీర్ణం పెరగడం, సానుకూల పంట పరిస్థితులు, కొత్త పంట దిగుబడులు మార్కెట్లకు రావడం వల్ల ఉల్లి లభ్యత గణనీయంగా మెరుగుపడిందని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనివల్ల ప్రధాన వినియోగ మార్కెట్లలో ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ వంటి ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాల నుండి కొత్త ఉల్లి దిగుబడులు ప్రారంభమయ్యాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. మహారాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మండీలలో ఉల్లి సగటు ధర క్వింటాలుకు 4 వేల 30 రూపాయల నుండి 3 వేల 475 కి అంటే దాదాపు 13 శాతం తగ్గింది. వినియోగదారులకు తక్కువ ధరకే

అందించడానికి ప్రభుత్వం రైలు రవాణా కాందా ఎక్స్‌ప్రెస్, ట్రక్కుల ద్వారా 2 లక్షల క్వింటాళ్లకు పైగా ఉల్లిని 123 నగరాలకు సరఫరా చేసింది. గత రెండు వారాల్లో 126 నగరాల్లో రిటైల్ ఉల్లి ధరలు కిలోకు ఒక రూపాయి నుండి 21 రూపాయల వరకు తగ్గాయని తెలిపింది.

NSD

**TABLE TENNIS - CHINA SMASH:**

చైనా స్మాష్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత ఆటగాళ్ళు మానుష్ షా, దియా చితాలే చరిత్ర సృష్టించారు. క్వార్టర్ ఫైనల్స్ లో రుమేనియాకు చెందిన ఎడ్వర్డ్ ఐయోనెస్కు - బెర్నాడెట్ జోడీపై 11-9, 13-11, 11-3 తేడాతో విజయం సాధించి, WTT గ్రాండ్ స్మాష్ సెమీఫైనల్స్ కు చేరిన మొదటి భారత మిశ్రమ డబుల్స్ జోడీగా నిలిచారు. అయితే, పురుషుల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 32లో మానవ్ ఠక్కర్ 0-3 తేడాతో ఫ్రాన్స్ కు చెందిన అలెక్సిస్ లెబ్రున్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుండి నిష్క్రమించారు. మహిళల డబుల్స్ రౌండ్ ఆఫ్ 16లో దియా చితాలే - యశస్విని ఘోర్పడే జంట చైనా జోడీ చేతిలో 2-3 తేడాతో ఓటమి పాలయ్యారు.

NSD

**SHUKLA MP-1 08.10.2026**

**REV. PM - INDIA MOBILE CONGRESS**

Prime Minister Narendra Modi will inaugurate 10th edition of India Mobile Congress (IMC) at Yashobhoomi in New Delhi today. It will showcase India's remarkable progress in telecommunications, digital connectivity and technological innovation, while providing a global platform for collaboration, investment and knowledge exchange. The theme of IMC 2026 is Scale Without Boundaries, reflecting India's growing capabilities in digital innovation, next-generation connectivity and technology-led growth. The 4-day event, which began **yesterday**, is being jointly organised by the Department of Telecommunications and the Cellular Operators Association of India.

The event will focus on innovation and next-generation digital infrastructure, technology-led economic growth, inclusive digital access, and the development of secure and resilient digital ecosystems. IMC 2026 has brought together global technology leaders, policymakers, industry

experts, startups, investors and innovators to explore emerging opportunities across the digital ecosystem. The 2026 edition will cover nine established anchor sectors, including 5G and 6G, next-generation AI networks, semiconductors, non-terrestrial networks, cyber security, quantum communication, enterprise transformation, circular economy and ESG, and electronics manufacturing. The event will also expand its sectoral focus to four new domains - smart mobility, stadium experiences, industrial robotics and transport technology. The event will attract more than 1.5 lakh attendees from over 100 countries, with participation from over 500 partners and exhibitors, 600 startups and 900 thought leaders.

Prime Minister Narendra Modi also interacted with Global System for Mobile Communications Association (GSMA) Board members at Seva Teerth in New Delhi ahead of the India Mobile Congress (IMC) 2026. GSMA is a global organisation unifying the mobile ecosystem, representing mobile operators and organisations across the mobile ecosystem and adjacent industries. During the interaction, the Prime Minister emphasised that technology must become a tool for inclusive and sustainable development. He underlined the need to make technology and digital services affordable and accessible, particularly for the Global South. Prime Minister Modi also highlighted the potential of Digital Public Infrastructure (DPI) as a transformative force, particularly for developing countries. Addressing the growing challenge of digital and cyber fraud, Mr Modi said the problem requires technology-driven solutions. He suggested sustained awareness messages for users to warn people about potential fraud calls.

CB/**Dipendra/Anand/Bhanu/0440**

**SHUKLA MP-1 08.10.2026**

**GST COUNCIL MEETING**

The 57th GST Council meeting will be held at Bharat Mandapam in New Delhi today. The GST Council meeting to be chaired by Finance Minister Nirmala Sitharaman will dicuss policy reforms to resolve GST disputes and improve the flow of input tax credit, with the aim of reducing the time and cost of compliance. Sources in the Finance Ministry said that the government will propose a five-pronged plan for the next set of reforms to the Goods and Services Tax (GST) system. These reforms are aimed at automating and easing a lot of the current administrative bottlenecks in the GST system, and reducing the compliance burden, especially for small businesses. The five-pronged proposal covers process

reforms, structural reforms, ease of living and doing business, exports of services, and e-commerce. Some of the key changes proposed involve automatic invoice matching between buyers and sellers, reducing paperwork around claiming input tax credits (ITC), reducing the number of times small taxpayers have to file returns, and removing multi-state registrations for small businesses. The last 56th meeting of the GST Council was held in Spetember last year. During the meeting, the Council had approved the rate rationalisation with a focus on the common man, labour-intensive industries, farmers and agriculture, health, and key drivers of the economy.

**CB/Anand/Dipendra/0402**

**SHUKLA MP-1 08.10.2026**

**AIR FORCE DAY**

The 94th Indian Air Force Day will be celebrated today. The theme for this year's celebration is 'Indian Air Force - Infallible, Impervious and Precise'. In his message through Akashvani on the eve of the Air Force Day, Chief of the Air Staff, Air Chief Marshal Amar Preet Singh has said that the Indian Air Force is always ready to protect the nation with alertness and firm commitment. He said, last year, Operation Sindoor reaffirmed the pivotal power of integrated air operations, demonstrating its capability and capacity to defend country's sovereignty. He said, through major milestones this year, including Exercise Vayushakti, various bilateral exercises, Dronathon, and the ongoing historic multilateral air exercise Tarang Shakti, the IAF is actively testing its combat readiness and rapidly absorbing niche technologies into its operational plans. The Air Chief Marshal said that apart from the combat readiness, the Indian Air Force has always stepped forward to serve the nation and humanity in times of crisis.

**( Byte- Air Chief Marshal Amar Preet Singh in mail )**

**CB/Anand/Ankit/0410**

**SHUKLA MP-II 08.10.2026**

**INDIA - USTR G20**

India has joined the United States and 13 other economies in signing a joint ministerial statement calling for measures to address structural excess capacity and production and curb non-market policies that distort global markets. The joint ministerial statement signed by the 15 participating economies was released by the Office of the US Trade Representative (USTR) last night, following discussions among G20 Trade

Ministers in Milwaukee, Wisconsin, on September 30 and October 1, 2026.

In a statement, countries called for measures to eliminate structural excess capacity and production, including by ending non-market policies that distort markets. They noted that more countries are acting to protect their industries, workers and economies from such distortions. They stressed that cooperation, information-sharing and coordinated action would make these efforts more effective. The signatories include Argentina, Australia, Canada, the European Union, France, Germany, India, Italy, Japan, the Republic of Korea, Mexico, Poland, Türkiye, the United Kingdom and the United States.

**CB/RUPESH/ANI/0413**

**SJA NP-1 07/10/2026**
**SUMMIT- WOMEN AND CHILD DEVELOPMENT**

The Departmental Summit on Women and Child Development will be held tomorrow in New Delhi. The Summit is the second in the series of Departmental Summits envisioned by Prime Minister Narendra Modi to strengthen cooperative federalism, foster collective ownership of national priorities and accelerate outcomes through closer Centre-State collaboration. The two-day Summit will focus on four themes including reimagining Anganwadi Centres for better nutrition and early education, strengthening the protection system for vulnerable children, women safety through effective implementation of institutional and legislative frameworks, women empowerment through enhancing the effectiveness and outcomes of key schemes. During the summit, participating states will share their experiences, challenges and their best practices, and try to arrive at consensus on agreed outcomes, reinforcing spirit of cooperative federalism and shared responsibility. The key outcomes and action plans to achieve these will be presented before the Prime Minister during the valedictory session.

**SHIVANG/ 2244 HRS**

**SANJIO NP-I 07/10/2026**
**GOVT- ONION PRICE**

The government today said that the outlook for onion availability has strengthened considerably, with higher Kharif acreage, favorable crop conditions, robust market arrivals and the commencement of fresh Kharif supplies supporting the market. Ministry of Consumer Affairs, Food and

Public Distribution said that the improving supply position is already translating into a broad-based moderation in onion prices across mandis and major consumer markets. The Ministry said that fresh Kharif onion arrivals have commenced from major producing States, including Karnataka, Andhra Pradesh and Rajasthan, while availability from stored stocks continues to meet market demands. It added that arrivals from these producing regions are expected to increase further in the coming weeks, improving overall availability in the consuming markets during the upcoming festive season.

The Ministry noted that the strengthening supply situation is being reflected in mandi prices. Arrivals across key onion markets have remained robust, with the weighted average mandi price in Maharashtra declining by nearly 13 per cent, from around four thousand thirty rupees per quintal on 16th of last month to about three thousand 475 rupees per quintal on 3rd of this month. As on date, the government has disposed off more than 2 lakh Quintals through 8 Kanda Express and 467 trucks across 123 cities. The Ministry said it is planning to deploy additional rail rakes, enabling larger quantities of onions to reach high-consumption markets. The Ministry said that 126 cities have reported a decline of one rupee to 21 rupees per kilogram in retail onion prices over the past two weeks, with moderation observed in major consuming States including Tamil Nadu, Madhya Pradesh, Uttar Pradesh, Karnataka, Odisha, Andhra Pradesh, Bihar and West Bengal.

**<<<>>> SHIVANG/ANAND/2120**

**SHUKLA MP-II 08.10.2026**

**TABLE TENNIS - CHINA SMASH**

In Table Tennis, Indian paddlers Manush Shah and Diya Chitale created history by becoming the first Indian mixed doubles pair to reach the semifinals of a WTT Grand Smash after beating Romania's Eduard Ionescu and Bernadette Szocs 3-NIL at the China Smash in Beijing yesterday. The fifth-seeded Indian duo won the quarterfinal 11-9, 13-11, 11-3 to secure a place in the last four. However, Manav Thakkar exited the men's singles in the round of 32 after losing nil-3 to seventh seed Alexis Lebrun of France. In women's doubles, Diya Chitale and Yashaswini Ghorpade suffered a narrow 2-3 defeat to China's Gao Yuxin and Xiang Junlin in the round of 16.

<><>**RUPESH/PTI/0556**